



RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 06 బుధవారం సంపుటి : 27 సంచిక : 268

## తుఫాన్ ప్రభావం పై అధికారులతో మంత్రి సురేష్ సమీక్ష



అగ్ని న్యూస్, ఒంగోలు: తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందనీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రాణనష్టం జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆది మూలపు సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా తుఫాన్ పై అధికారులతో మంత్రి సురేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రమాదకర వాగులు వంకలు వద్ద పోలీసుల పహారా కొనసాగుతుందనీ, జిల్లాలో ఇప్పటివరకు ప్రాణ ఆస్తి నష్టం నమోదు కాలేదనీ తీరప్రాంతాలు తుఫాను ప్రభావిత మండలాల్లో 48 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వెయ్యి మందిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందనిపునరావాస కేంద్రాల్లో ఉన్న తుఫాను బాధితులకు ఆహారం, పాలు నీళ్లతో 2లో

## ఆటో...బొలెరో ఢీ - ముగ్గురికి గాయాలు



అగ్ని న్యూస్, కంభం: ఆటో, బొలేరో ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన బేస్తవారపేట మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని పూసలపాడు సమీపంలో గలఅమరావతి అనంతపురం జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఈప్రమాదం చోటు చేసుకుంది. టమోటా లోడ్ తో వెళ్తున్న అప్పి ఆటో ను అదే మార్గంలో వెళ్తున్న మరో టమోటా లోడ్ బొలెరో వాహనం వెనుకనుండి బలంగా ఢీకొనడంతో రెండు వాహనాలు రోడ్డు పై బోల్తా పడ్డయి.టమోటాలు ఇరువైపులా చెల్లా చెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ను ఘనంగా సన్మానించిన


## జిల్లా ఆర్యవైశ్య సంఘం



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు ఢిల్లీ హైవే హెూటల్ నందు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఆధ్వర్యంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిని జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు గజమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్ర స్వామి ని ఒంగోలులో ఘనంగా సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తిరుమల నుంచి శ్రీవారి దర్శనం అనంతరం వస్తున్న క్రమంలో మా విజ్ఞప్తి మేరకు ఇక్కడకు వచ్చి మాఆతిథ్యాన్ని స్వీకరించడం ఎంతో ఆనందం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావూరి కాశీరంగ జనార్ధన్, ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకట.కృష్ణారావు ఒంగోలు నగర అధ్యక్షులు రాజా,యువజన సంఘం ప్రధాన కార్యదర్శి హరి, కోశాధికారి పి మురళి, రమేష్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## డేటా గోప్యతతో కుల గణన సర్వే

### - నిరభ్యంతరంగా ప్రజలు వివరాలు ఇవ్వండి



2లో

సంపాదకీయం ....,



## పోరాట యోధునికి

# సింహా సనం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాస్తా పేచీ పెట్టినా, అధిష్టానం చర్చలు జరిపి ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ని సిఎం గా ప్రకటించారు. ఏబీవీపీ నాయకునిగా ప్రస్తానం ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఏబీవీపీ, టిడిపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లలో పనిచేశారు.ముఖ్యమంత్రి అయ్యాక రేవంత్ ముందు గా పార్టీలోని సీనియర్ నాయకుల తో సఖ్యతగా ఉండాలి. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చాల్సి ఉంది. అంతకన్నా 39 సీట్ల తో బిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షం గా ఉంది. అసెంబ్లీ లో వారితో పోరు తప్పదు.. ముఖ్యమంత్రి రేవంత్ వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పాలన సాగించాలి.గత సీఎం కన్నా మెరుగైన పాలన అందించాలి...మరి సిఎం రేవంత్ ఎలా నెగ్గుకు వస్తారో చూడాలి.

## తుఫాన్ ప్రభావంతో నేల కూలిన మిద్దె - తప్పిన ప్రాణాపాయం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం : మిచౌంగ్ తుఫాను కారణంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అందులో భాగంగా యర్రగొండపాలెం మండలంలోని మొగుళ్లపల్లి గ్రామ ఎస్సి పాలెంలో మిద్దె నెల కూలిన సంఘటన మంగళవారం జరిగింది. చాట్ల పెద్ద అచ్చయ్య నివాసం పూర్తిగా తడిసి నేలకూలింది. ప్రమాదం జరుగుతున్న విషయం గమనించి అందరు బయటికి రావడంతో ఎటువంటి ప్రాణహాని జరగలేదని బాధితుడు తెలిపారు. అధికారులు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో:

# తుఫాన్ ప్రభావం పై అధికారులతో మంత్రి సురేష్ సమీక్ష

పాటు ఏ అసౌకర్యం కలకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.రాగల మరో అయిదు, ఆరు గంటల పాటు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రాకుండా ఉంటే మంచిదనీ జిల్లాలో భారీ వర్షాలకు పొగాకు,మినుము ,మిర్చి, శనగ పంటలు దెబ్బతిన్నాయని, జిల్లాలో తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని మంత్రి తెలిపారు. తుఫాన్ విపత్తు నిర్వహణలో కలెక్టర్ దినేష్ ,ఎస్పీ మలికగర్గ్ లు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.

# డేటా గోప్యతతో కుల గణన సర్వే

అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలో డిసెంబరు 9 నుండి 19 వరకు కుల గణన సర్వే ప్రారంభమవుతుందని నిరభ్యంతరంగా ప్రజలు వివరాలు తెలియజేయవచ్చని మార్కాపురం డియల్డీఓ బివిఎన్ సాయి కుమార్ తెలిపారు. యం పి డి ఓ కార్యాలయంలో కుల గణన సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి గా డిఎల్డిఒ సాయి కుమార్ పాల్గొన్న సమావేశానికి మార్కాపురం ఎంపీడీఓ టి చందన,ఎంఆర్వో మంజునాధరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది 100 శాతం గృహాలను కవర్ చేస్తుందనీ,1931 కుల గణన తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌లో తొలిసారిగా జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వేఅని,సెక్రటేరియట్ ఉద్యోగి, వాలంటీర్ సహాయంతో కుల సర్వేను నిర్వహిస్తారని డేటా గోప్యత అనేది ఈ సర్వే యొక్క ముఖ్య లక్షణమని తెలిపారు. కావున మండల ప్రజలు నిరభ్యంతరంగా తమ వివరాలను వెల్లడించవచ్చని వారు తెలిపారు. సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూఓ, ఈఓపీఆర్డీ, సర్పంచ్‌లు, సచివాలయ కార్యకర్తలు పాల్గొన్నారు.

### తుఫానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన

# వ్యవసాయ శాఖ అధికారులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని రామచంద్రాపురం, కొండేపల్లి గ్రామాలకు సంబంధించిన మిరప, వరి, తదితర పంటలను మార్కాపురం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ప్రస్తుతం మిచౌంగ్ తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిలబడి వేరు కుళ్ళు వస్తుందని, వేర్ల ద్వారా మొక్కలకు పోషకాల లభ్యత తగ్గుతుందని, పురుగులు తెగుళ్లు ఆశిస్తాయని తెలిపారు. వరి పంటను పరిశీలిస్తూ పంటలో నీరు నిలబడినట్లైతే నీటిని తొలగించి, మొక్కలు పిలక వేసే దశలో ఉన్నట్లయితే, లేదా ఆలస్యంగా వేసిన పంట అయితే 20 కే.జీ ల యూరియా వేసుకోవాలని తెలిపారు. అదే వరి పంట గింజ వచ్చిన తరువాత పాలు పోసుకున్న దశలో అయితే ఈ వర్షాలకు తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని నివారణ చర్యలను వివరించారు. కోత దశలో ఉన్న వరి పంటలో పనల మీద గింజ మొలకెత్తే అవకాశం ఉంటుందని తెలుపుతూ దాని నివారణకు 5శాతం ఉప్పు ద్రావణాన్ని (50గ్రాములు/లీటర్ నీటికి) పిచికారీ చేయాలని తెలిపారు. మిరపలో అయితే వర్షం ఆగిన వెంటనే పొలంలో ఉన్న నీటిని బయటికి పంపించాలని, వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగద్రోయాలని తెలిపారు. మిరప మొక్కలు ఉరకలెత్తి, తలలు వాల్చినట్లైతే 10గ్రాముల యూరియా లీటర్ నీటికి కలిపి వారంలో రెండు సార్లు పిచికారి చేయాలని వివరించారు. మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ, కాయ కుళ్ళు, కొమ్మ యెండు వంటి తెగుళ్ళ ఆశించే అవకాశం ఉన్నదని వాటి నివారణకు 1 లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్, ఒక గ్రాము స్ట్రెప్టో మైసిన్ పిచికారి చేయాలని వివరించారు.మిగిలిన అన్ని పంటల లో ఇంకా ఏమైనా తెగుళ్లు కనిపించిన వెంటనే ఆర్ బి కే లోని వ్యవసాయ సిబ్బందిని ఎప్పటికప్పుడు తగు నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్షేత్ర పర్యటనలో మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, కొండేపల్లి,రామచంద్రాపురం ఆర్.బీ.కె సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో
# విరిగిపడిన విద్యుత్ స్తంభం

### - తక్షణ చర్యలు చేపట్టిన 26వ డివిజన్ అధ్యక్షులు జాజుల కృష్ణ



అగ్ని న్యూస్, ఒంగోలు: 26వ డివిజన్ గాంధీ రోడ్డు సచివాలయం పరిధిలోని భూపతి వారి వీధి గొడుగు సంజీవయ్య వీధిలో తుఫాన్ ప్రభావంతో కరెంటు స్తంభం విరిగిపడింది. దీంతో డివిజన్ అధ్యక్షులు జాజుల కృష్ణ తక్షణ చర్యలు చేపట్టారు. వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం తెలియజేయడంతో తక్షణమే విద్యుత్ సిబ్బంది రావడంతో మరమ్మత్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ యువ నాయకులు వేమూరి గణేష్, సీనియర్ నాయకులు రావులపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూలిన మహావృక్షం





అగ్ని న్యూస్,పొదిలి : రెండు రోజుల నుంచి కురుస్తున్న గాలి, వాన తాకిడి కి పొదిలి తహశీల్దారు కార్యాలయంలో ఉన్న మహావృక్షం నెలకొరిగింది.ఇన్ని సంవత్సరాలలో ఎన్నో గాలివానలకు తట్టుకున్న వృక్షం ఒక్క సారి నెలకొరగడం గమనార్హం. వేసవి కాలంలో ఈ వృక్షం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే వారికి ఎంతగానో నీడనిచ్చేది. ఈ గాలివానకు కూలి పోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అమ్మ ఆశ్రమంలో బి.ఎన్.రెడ్డి, జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణం సమీపంలోని పురాతన వెంకటేశ్వర స్వామి గుడి నూతన అయ్యప్ప స్వామి గుడి పక్కన ఉన్న పురాతన అమ్మ ఆశ్రమం నందు కంభం ఆర్మీ పులిపాటి ఆదిశేషులు కుమారుడు పులిపాటి చంద్రకాంత్ పుట్టినరోజు సందర్భంగా భారత సైనికులైన బి యన్ రెడ్డి, కొమరోలు వాస్తవ్యులు జై జవాన్ సేవా ఫౌండేషన్ వారు భోజన సౌకర్యం ఈ అవకాశాన్ని కల్పించారు. భోజన సౌకర్యం ఏర్పాటు చేయించిన బి.ఎన్.రెడ్డి కి అమ్మ ఆశ్రమం తరపున శ్రీకాంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు హృదయపూర్వకంగా తెలుపుతున్నామని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం రోజు భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, ఆశ్రమ వాసులు పాల్గొన్నారు.

# బీజేపీ లో పలువురు చేరిక



అగ్ని న్యూస్, మార్కాపురం: బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు బీజేపీ లో చేరారు. వీరిని వేణుగోపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత రాజకీయాల్లోకి రావాలి అని అన్నారు.పార్టీలో చేరిన వారిలో మీనిగ నాగేశ్వరరావు, ముంగమూరు శ్రీనివాసులు, నాగరాజు, ఎం మల్లీ, తదితరులున్నారు.

# అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులు





అగ్ని న్యూస్, కంభం: బేస్తవారపేట మండలంలోని చింతలపాలెం గ్రామ పంచాయితీలో ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు అరటి,వరి పంట పూర్తిగా నేలకొరిగి రైతులు పంట నష్ట పోయారు.సుమారుగా 30 ఎకరాలు నష్టం జరిగిందని, వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు ఈఅకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అకాల వర్షంతో నష్టపోయిన రైతులు, ఇతర గ్రామాల్లో వ్యవసాయ అధికారుల ద్వారా పంట నష్టాన్ని నమోదు చేసిరైతాంగాన్ని ఆదుకోని,వారికి పంట నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుచున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నేడు విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా



అగ్ని న్యూస్, మార్కాపురం: బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నేటి ఉదయం 11 గంటలకి విద్యుత్ శాఖఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్పాటు చేయడమైనది.విద్యుత్ సరఫరా, ధరలకు నిరసనగా నిర్వహించే ఈ ధర్నా లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# పొగాకు రైతుల ఆశలకు పొగ బెట్టిన మిచౌంగ్ తుఫాన్

## - ప్రకృతి ప్రకోపానికి పొగాకు రైతు విలవిల









**ఆత్మహత్యలే శరణ్యం :**

చిట్టే. రమణారెడ్డి.... బీ.చేర్లోపల్లె రైతుపొగాకు సాగు ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, ఎకరాకు లక్ష రూపాయల పెట్టుబడి అవుతుందని చెబుతున్న రైతులు.

అగ్నిన్యూస్, పెద్దారవీడు:పొగాకు రైతుల ఆశలకు మిచౌంగ్ తుఫాన్ పొగ పెట్టింది. ప్రకృతి ప్రకోపానికి పొగాకు రైతులు విల విల లాడారు. పంట చేతికందే దశలో మొక్కలు నేలవాలి ఆకులకు మచ్చలురావడంతో ఆనందం ఆవిరైంది. లక్షల రూపాయలు అప్పులు చేసి పంటపై పెట్టుబడి పెట్టిన రైతులు ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పెద్దారవీడు మండలంలో వందలాది ఎకరాల్లో పొగాకుకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా పొగాకు మొక్కల నుంచి ఆకులు రాలిపోవడం సహా మొక్కలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిగిలిన ఆకులు కూడా చిరిగిపోవడం, మచ్చలు రావడంతో నాణ్యతదారుణంగా పడిపోయింది.పెట్టిన పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బద్వేడు చెర్లోపల్లె మద్దెల కట్ట , తోక పల్లె , బద్వేడు గ్రామలలో రైతులు ఎకరాకు సుమారు లక్షరూపాయల వరకు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటను అకాల వర్షంతో సర్వస్వం కోల్పోయారు. ఉన్నదంతా పెట్టుబడి రూపంలో పొగాకుపై పెడితే వర్షం రూపంలో తుడిచిపెట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. లక్ష రూపాయల పెట్టుబడిలో కనీసం సగం కూడా రాదని రైతులు వాపోతున్నారు..

తామునష్టపోయిన దానిలో కనీసం సగమైనా పరిహారం రూపంలో అందించాలని ప్రభుత్వాన్నివేడుకుంటున్నారు. ఉన్నతస్థాయి అధికారులు అంచనాల వివరాలు నమోదు చేసుకున్ని, పరిహారం విషయంలో స్పష్టత ఇవ్వాలని వాపోతున్నారు. ఇప్పటికే మద్దతు ధర లేక సతమతమవుతున్న తమకు కనీసం పరిహారం విషయంలోన ఊరట కలిగించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు వ్యవహరించాలనిఆవేదన చెందుతున్నారు. పొగాకు సాగు చేయాలంటే ప్రభుత్వం నుంచి సాయం అందాలని, లేదంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు..

**ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు**

మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల కురిసిన వర్షం పెద్దారవీడు మండల పొగాకు రైతులను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తున్నాయి. పంట పండించి దాన్ని అమ్ముకొని సొమ్ములు చూడాల్సింది పోయి ప్రభుత్వాన్ని ఇచ్చే సాయం కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఎకరాకు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాము. పై నుంచి కింద వరకు ఒక్క ఆకు కూడా లేకుండా రాలిపోయిందనీ పెట్టిన పెట్టుబడి కూడా రాకపోగా అప్పులే శరణ్యం అంటున్న పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏ. ఓ బుజ్జి భాయ్పెద్దారవీడు మండలం పరిధిలోని పెద్దారవీడు గ్రామంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా కురిసిన వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను పెద్దారవీడు మండల వ్యవసాయ శాఖ అధికారినీ బుజ్జి భాయ్ పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వాటి వివరాలను రైతు భరోసా కేంద్ర సిబ్బంది ద్వారా తెలుసుకొని పూర్తి నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు.వాతావరణ శాఖ ఆదేశాల మేరకు మరో రెండు మూడు రోజుల వరకు వర్ష సూచన ఉన్నందున రైతులు పురుగుమందులు పిచికారి చేయొద్దని ఏ ఓ సూచించారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


శతమానం భవతి...
గ్రామం గర్వించదగ్గ ఉత్తమ నాయకత్వం వహించిన
మన నాయకుడు
రామానుజుల రెడ్డి
క్రమశిక్షణ , కఠోర శ్రమ, ముందు చూపు, నిజాయితీకి నిలువెత్తు రూపం,
అభివృద్ధికి ట్రేడ్ మార్క్....
మార్కాపురం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు..
మాజీ సర్పంచ్ శ్రీ జవ్వాజి రామానుజుల రెడ్డి కి
ఇవే మా హార్ధిక
జన్మదిన శుభాకాంక్షలు
చెదరని చిరునవ్వే నువ్వు పంచిన ఆయుధం,
పోరాడే గుణమే నువ్వు ఇచ్చిన బలం,
పేద ప్రజలకు నువ్వు చేసిన సహాయం మరువలేనిది,
ప్రజల ముఖాల్లో విరిసే సంతోషం లో నిన్ను చూస్తున్నాం,
గత పాలనలో ప్రతిక్షణం నీ అడుగు జాడను స్మరిస్తూనే ఉన్నాం.
ఈ గ్రామ అభివృద్ధి కోసం .మళ్లీ నువ్వే కావాలి!మళ్లీ నువ్వే
రావాలి..పేదింట్లో పుట్టిన పేదవాడు పేదవాడిగా ఉండకూడదు
ఉన్నతంగా ఎదగాలి అనేది నీ ఆలోచన గొప్పదయ్యా ..
పేద కుటుంబాల ఆడపిల్లలు వివాహానికి తాళిబొట్టు ఇచ్చి ఆదుకున్నారు..
గ్రామంలో సిమెంట్ రోడ్లు వేసి అభివృద్ధి కి బాటలు వేశారు...శుభాకాంక్షలతో....
మిత్రమండలి .....
దరిమడుగు గ్రామం తెలుగుదేశం పార్టీ